టీడీపీ నుంచి బాలకోటిరెడ్డి సస్పెండ్

అమరావతి, ఆంధ్రప్రభ: పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న టీడీపీ బాపట్ల పార్లమెంట్ పార్టీ కార్యదర్శి గుదేటి బాలకోటిరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వేమూరు నియోజకవర్గానికి చెందిన బాలకోటిరెడ్డి అన్ని పార్టీ పదవుల నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు.

కనకదుర్గమ్మ సేవలో రవిశంకర్

●అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆధ్యాత్మిక గురువు



ఇంద్రకీలాద్రి, ఆంధ్రప్రభ: ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ బుధవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని సందర్శించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన రవిశంకర్‌కు దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్, పాలకమండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రవిశంకర్, గోకరాజు గంగ రాజు అంతరాలయంలో కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందించారు.

న్యాయం కోసం.. వీల్ చైర్ యాత్ర

●తొమ్మిదేళ్లయినా తీరని వేదన


●సుగాలి ప్రీతి కేసులో తల్లి పార్వతి పోరాటం



కర్నూలు రూరల్ బ్యూరో, ఆంధ్రప్రభ: సుగాలి ప్రీతి మృతిచెంది తొమ్మిదేళ్లు గడిచినా న్యాయం జరగలేదని ఆమె కుటుంబం మరోసారి ఆవేదన వ్యక్తం చేసింది. తన కుమార్తెకు న్యాయం చేయాలంటూ ప్రీతి తల్లి పార్వతి కర్నూలు నుంచి అమరావతి వరకు వీల్‌చైర్ యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. అయితే శాంతిభద్రతల కారణాలు చూపుతూ పోలీసులు యాత్రకు అనుమతి నిరాకరించి అడ్డుకోవడంతో బుధవారం ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. 2017లో కర్నూలులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుగాలి ప్రీతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందింది. అప్పటి నుంచి కేసులో నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు నిరంతరం న్యాయం కోరుతున్నారు. ప్రభుత్వాలు మారినా, దర్యాప్తు పూర్తయినా తమకు న్యాయం దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తన కుమార్తె కేసులో న్యాయం చేయాలని ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలను కలిసి వినతిపెట్టాలనే ఉద్దేశంతో పార్వతి వీల్‌చైర్ యాత్రకు సిద్ధమయ్యారు. అయితే యాత్రకు ముందుగానే పోలీసులు అనుమతి లేదని నోటీసులు జారీ చేసి, బయలుదేరే సమయంలో అడ్డుకున్నారు. గతంలో జనసేన అధినేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పార్వతి గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కేసు పురోగతిపై స్పష్టత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల కోసం

ముమ్మర గాలింపు





కోనసీమ, ఆంధ్రప్రభ బ్యూరో : కోనసీమ జిల్లా ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి చేపల వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం గాలింపు చర్యలను ముమ్మరం చేసింది. జిల్లా యంత్రాంగం సూచనల మేరకు భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులు రంగంలోకి దిగారు. తీరానికి 300 నాటికల్ మైళ్ల పరిధిలో కోస్ట్‌గార్డుకు చెందిన ఐదు నౌకలు, భారత నౌకాదళానికి చెందిన రెండు నౌకలు, రెండు అత్యాధునిక విమానాలతో విస్తృతంగా గాలిస్తున్నారు. ఒడిశా, పశ్చిమ బెంగాల్, అస్సాం తీర ప్రాంత రక్షణ విభాగాలకు కూడా సమాచారం అందించి, సముద్ర ప్రవాహాలు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శోధన కొనసాగిస్తున్నారు. గల్లంతైన బోటులో ఏడుగురు మత్స్యకారులతో పాటు 1,000 లీటర్ల డీజిల్, 20 రోజులకు సరిపడా ఆహార నిల్వలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సముద్రం లో వాతావరణం అనుకూలంగా ఉండటంతో మత్స్యకారులు క్షేమంగా ఉండే అవకాశముందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఒడిశాలోని పారా దీప్ సమీపంలో పసుపు రంగులో తిరగబడిన ఒక బోటును గుర్తించారు. దానిపై 'ముత్యాలమ్మ' అని రాసి ఉండటంతో అది ఓడలరేవు బోటేనా అనే అంశాన్ని నిర్ధారించేందుకు ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపించారు.

సురక్షితంగా తీసుకురావాలన్న మంత్రి అచ్చెన్న

కోనసీమ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం అమలాపురంలో అధికారులతో సమీక్ష నిర్వహించి గాలింపు చర్యలపై ఆరా తీశారు. అనంతరం మత్స్యకార గ్రామాలను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. గల్లంతైన వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఆగస్టు 3న ఓడలరేవు నుంచి చేపల వేటకు బయలుదేరిన ఈ బోటులోని ఏడుగురు మత్స్యకారులు పది రోజుల్లో తిరిగి వస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. అయితే ఆగస్టు 16 నాటికీ తిరిగి రాకపోవడంతో 17న పోలీసు లకు ఫిర్యాదు చేయగా, జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ వెంటనే స్పందించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

●అత్యాధునిక విమానాలతో సెర్చింగ్

●ఒడిశా, బెంగాల్, అస్సాం తీర ప్రాంతాలకు సమాచారం

●ఒడిశా తీరంలో ముత్యాలమ్మ పేరుతో పసుపురంగు బోటు ●ప్రత్యేక బృందాన్ని పంపించిన అధికారులు

●మత్స్యకారులను సురక్షితంగా తీసుకురావాలన్న సీఎం చంద్రబాబు

●అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

గాలింపు వేగవంతం చేయాలి: సీఎం చంద్రబాబు

కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీని త్వరగా కనుగొనేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అల్లవరం మండలంలోని ఓడలరేవు, దుమ్ములపేట, వాసలతిప్ప గ్రామాలకు చెందిన మత్స్యకారుల గల్లంతు ఘటనపై బుధవారం మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో గాలింపు కొనసాగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే రెండు డార్నియర్ విమానాలు, నేవీ బోట్లు, మరో ఏడు బోట్లతో గాలింపు చేపట్టామని తెలిపారు. కాకినాడ, భైరవపాలెం, విశాఖపట్నం, పారా దీప్ ప్రాంతాల మత్స్యకార బోట్లను కూడా అప్రమత్తం చేసి సమాచారం సేకరిస్తున్నట్లు వెల్లడించారు. పారాదీప్‌కు 14 నాటికల్ మైళ్ల దూరంలో గుర్తించిన కొన్ని బోట్లపై కూడా ఆరా తీస్తున్నామని చెప్పారు. గాలింపు చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

'జిల్లేడుబండ'పై కదలిక



శ్రీ సత్యసాయి బ్యూరో, ఆంధ్రప్రభ: శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం పాడరాళ్లపల్లి గ్రామ రైతులు ఎదుర్కొంటున్న జిల్లేడుబండ రిజ ర్వాయర్ సమస్యపై ప్రభుత్వం స్పందించింది. రిజర్వా యర్ ఎత్తు పెంపుతో సాగుభూములు, ఇళ్లు ముంపు నకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలనేపథ్యం లో సమస్యను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని నిర్ణయిం చింది. ఈ మేరకు వైద్యా రోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి రైతుల ప్రతినిధులు తమ సమస్యలను వివరించారు. గతంలో రిజర్వాయర్ నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం, పునరావాసం కల్పించలేదని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను అధ్యయనం చేసేందుకు ఇంజినీర్ల బృందాన్ని గ్రామానికి పంపాలని మంత్రులు నిర్ణయించినట్లు సమాచారం.

రిజర్వాయర్ ఎత్తు పెంచితే తీవ్ర నష్టం..

సుమారు 18 ఏళ్ల క్రితం నిర్మించిన జిల్లేడుబండ రిజర్వాయర్‌తో మిగిలిన భూములకు సాగునీరు అందడంతో రైతులు ఏటా రెండు, మూడు పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రస్తుతం రిజర్వాయర్ ఎత్తు పెంపు ప్రతిపాదనతో మరిన్ని ఎకరాల సాగుభూములు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో భూసేకరణ జరిగినప్పటికీ పూర్తి పరిహారం చెల్లించలేదని, పునరావాసం కూడా

●మంత్రులను కలిసిన పాడరాళ్లపల్లి రైతులు

●ఇంజినీర్ల బృందంతో క్షేత్రస్థాయి అధ్యయనికి ఆదేశాలు

అమలు కాలేదని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇప్పుడు ఎత్తు పెంపు చేపడితే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం, ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు ప్రత్యామ్నాయ స్థలాలు, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కరకట్ట నిర్మాణం వల్ల గ్రామంలో వర్షపు నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల విజ్ఞప్తిపై స్పం దించిన మంత్రులు ఇంజినీర్ల బృందంతో ముంపు ప్రభావం, సాగు భూములు, ఇళ్ల పరిస్థితి, గ్రామ భద్రత, నీటి ప్రవాహ మార్గాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. అధికారులు సమగ్ర నివేదిక సమర్పించిన అనంతరం రైతుల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. దీంతో పాడరాళ్లపల్లి రైతులు ఇంజినీర్ల నివేదిక, ప్రభుత్వ నిర్ణయంపై ఆశగా ఎదురుచూస్తున్నారు.

సెర్ప్‌కు ప్రతిష్టాత్మక పీఎంఎఫ్ఎంఈ అవార్డు

●స్వయం సహాయక సంఘాల మహిళల ప్రగతికి గుర్తింపు● మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం



అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)కు కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక పీఎంఎఫ్ఎంఈ అవార్డు లభించింది. ఆహార ప్రాసెసింగ్ రంగంలో స్వయం సహాయక సంఘాల మహిళల సాధికారతకు రాష్ట్రం సాధించిన పురోగతికి ఇది గుర్తింపని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధి కారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేశారు. కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించే పీఎంఎఫ్ఎంఈ కాన్‌క్లేవ్‌లో ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ పథకంలోని సీడ్ క్యాపిటల్ కాంపోనెంట్ అమలులో రాష్ట్ర సెర్ప్ సంస్థ అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ గుర్తింపు రాష్ట్రంలోని వేలాది స్వయం సహాయక సంఘాల మహిళల కృషి, పట్టుదల, పారిశ్రామిక స్ఫూర్తికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా గ్రామీణ మహిళలకు ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, వ్యాపారాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని మంత్రి తెలిపారు. మహిళా ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌లో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

ఐసెట్ తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

అమరావతి, ఆంధ్రప్రభ: ఐసెట్ -2026 ప్రవేశాల తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ ను కన్వీనర్ విడుదల చేశారు. ఈనెల 24 నుంచి 31వరకు ఆన్‌లైన్‌లో ద్రువపత్రాల పరిశీలన, అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఈనెల 27 నుంచి సెప్టెంబరు రెండో తేదీవరకు వెబ్ ఆప్షన్లనమోదు, మూడో తేదీన వెబ్ ఆప్షన్లలో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించారు. సెప్టెంబరు 7న సీట్ల కేటాయింపు ఉంటుంది. అదేనెల 8 నుంచి 11 మధ్య కేటాయించిన కాలేజీలలో ప్రవేశాలు పొందాల్సి ఉంటుంది. తరగతులు సెప్టెంబరు 8 నుంచి ప్రారంభమవుతాయని సెట్ కన్వీనర్ తెలిపారు.



ప్రయాణికుల సంతృప్తే లక్ష్యం

●ఆర్టీసీ జేఎండీ ఎం. శివప్రసాద్

●బస్టాండ్‌లో పలు విభాగాలు పరిశీలన

అమరావతి, ఆంధ్రప్రభ : ప్రయాణికులు పూర్తిస్థాయి సంతృప్తి చెందేలా ఏపీఎస్ఆర్టీసీ సేవలు ఉండాలని సంస్థ నూతన జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (జేఎండీ) ఎం. శివప్రసాద్ అన్నారు. బుధవారం విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో మెకానికల్ ఇంజనీరింగ్, కమర్షియల్ విభాగాల పనితీరుపై అధికా రులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన సేవలు అందించినప్పుడే సంస్థకు మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. అనంతరం విజయవాడ డిపో, విజయవాడ సిటీ బస్‌స్టేషన్, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లను సందర్శించిన ఆయన, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, సేవలపై ఆరా తీశారు. అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా విభాగాల పనితీరు, ప్రస్తుత కార్య కలాపాలు, గణాంకాలు, ఆదాయ వనరులు, నిర్వహణ అంశాలను వివరించారు. అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని శివప్రసాద్ సూచించారు. విజయవాడ డిపోలో మొక్కలు నాటిన ఆయన, డ్రైవర్లు, కండక్టర్లతో నేరుగా మాట్లాడి రోజువారీ టార్గెట్లు, కలెక్షన్లు, ప్రోత్సాహ కాలు (ఇన్సెంటివ్‌లు) తదితర వివరాలు తెలుసుకున్నారు. బస్సుల మరమ్మ తులు నిర్వహించే పిట్ ప్రాంతాన్ని, కార్గో కౌంటర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సిబ్బంది అంకితభావం, అధికారుల సమర్థవంతమైన పర్యవేక్షణ, ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సేవలను మరింత బలోపేతం చేస్తామని శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

MANAPPURAM FINANCE LTD.

CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 16.09.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

నత్యనారాయణపురం, 0110230700065930, 6066, 7165, 7169, 7179, 7194, 7195, 7236, 7238, 7246, 7254, 7262, 7267, 0110230730030022, 0030, 0041, 0042, 0049, 0050, 0059, 0060, 0067, 0068, 0072, 0076, 0083, 0091, 0094, 0095, 0097, 0098, 0100, 0101, 0103, 0104, 0106, 0110, 0118, 0124, 0136, 0145, 0151, 0154, 0170, 0173, 0178, 0179, 0189, 0190, 0194, తిరువూరు, 0118120700041797, 1802, 1822, 1838, 1847, 1848, 1852, 1854, 1964, 2010, 0118120730009838, 4512, 4531, 4534, 4553, 4558, 4568, 4577, 4580, 4588, 4605, 4624, 4625, 4626, 4629, 4630, 4632, 4635, 4637, 4638, 4640, 4652, 4656, 4661, వెటర్నరీ కాలనీ, 0118920700029214, 9240, 9243, 0267, 0281, 0300, 0301, 0302, 0306, 0327, 0331, 0336, 0346, 0351, 0358, 0118920730017112, 7125, 7135, 7139, 7141, 7142, 7144, 7152, 7155, 7156, 7158, 7161, 7163, 7166, 7176, 7185, 7195, 7196, 7204, 7206, 7207, 7208, 7218, 7219, 7226, 7232, 7234, 7247, 7263, 7265, విస్సన్నపేట, 0118560700030890, 0891, 0919, 1818, 1836, 1856, 1865, 1869, 1872, 1873, 1899, 1901, 1904, 0118560730004911, 8652, 8657, 8658, 8659, 8665, 8667, 8672, 8679, 8680, 8684, 8685, 8701, 8702, 8705, 8708, 8710, 8711, 8716, 8717, 8719, 8721, 8722, 8723, 8724, 8727, 8728, 8737, 8743, 8755, 8756, 8757, 0117, 0118, 0119, ఉయ్యూరు, 0119830700048071, 8073, 8075, 8076, 8078, 8097, 8106, 8120, 8146, 8158, 8316, 0119830730013675, 7564, 7577, 7590, 7594, 7597, 7599, 7611, 7616, 7629, 7630, 7631, 7632, 7633, 7646, 7651, 7655, 7657, 7658, 7663, 7666, 7669, 7678, 7679, 7681, 7687, 0263, కందుకూరు, 0112750700074365, 4371, 4516, 4527, 4528, 4530, 4531, 6145, 6146, 6169, 6171, 6182, 6183, 6199, 6200, 6212, 6214, 6216, 6218, 6224, 6234, 6235, 6249, 6253, 6258, 6261, 6265, 6272, 6273, 6279, 6294, 6296, 6299, 6306, 6309, 6311, 6313, 6316, 0112750730019924, 9959, 8997, 9016, 9033, 9038, 9041, 9043, 9047, 9068, 9080, 9081, 9086, 9087, 9088, 9090, 9091, 9095, 9097, 9098, 9101, 9102, 9105, 9107, 9108, 9110, 9117, 9128, 9140, 9143, 9145, 9150, 9152, 9154, 9155, 9159, 9160, 9173, 9175, 9177, 9178, 9192, 9193, 9194, 9198, 9199, 9200, 9201, 9209, 9211, 9212, 9216, 9217, 9218, 9228, 9229, 9234, 9235, 9240, 9241, 9247, 9249, 9251, 9255, 9256, 9260, 9269, 9275, 9278, 9285, 9286, 9287, 9289, 9290, 9291, 9308, 9309, 9319, 9320, 9323, 9332, మార్కెట్ సెంటర్, కందుకూరు, 0133590700033940, 4675, 4685, 4699, 5800, 5805, 5820, 5831, 5832, 5860, 5884, 0133590730016485, 6486, 6487, 6495, 6515, 6536, 6542, 6548, 6550, 6551, 6552, 6553, 6554, 6556, 6560, 6561, 6563, 6564, 6565, 6568, 6581, 6582, 6583, 6584, 6586, 6587, 6589, 6591, 6603, 6613, 6621, ప్రకాశం, అద్దంకి, 0129210700046707, 6745, 6824, 8303, 8338, 8345, 8346, 8356, 8380, 8383, 8393, 8415, 0129210730014833, 1323, 1325, 1329, 1335, 1345, 1346, 1347, 1350, 1356, 1363, 1394, 1397, 1398, 1400, 1401, 1405, 1409, 1410, 1411, 1427, 1429, 1434, 1435, 1436, 1442, 1443, 1457, 1462, 1475, 1476, 1502, 1503, 1510, 1516, 1525, 0191, భీమవుర్తి, 0130700700052693, 2915, 2932, 2969, 2988, 3035, 3042, 3067, 4411, 4422, 4425, 4430, 4435, 4449, 4452, 4454, 4456, 4458, 4463, 4464, 4467, 4476, 4479, 4480, 4491, 4494, 4504, 4507, 4509, 4514, 4517, 4519, 4525, 4535, 4538, 4539, 4542, 4544, 4549, 4553, 4554, 4560, 4561, 4562, 0130700730015040, 5093, 5135, 5148, 5149, 9954, 9960, 9963, 9973, 9981, 9998, 0001, 0003, 0005, 0007, 0008, 0011, 0012, 0014, 0017, 0023, 0031, 0036, 0037, 0038, 0039, 0040, 0041, 0042, 0045, 0046, 0054, 0055, 0056, 0061, 0065, 0066, 0069, 0070, 0071, 0072, 0073, 0075, 0080, 0081, 0082, 0083, 0084, 0085, 0091, 0092, 0095, 0100, 0101, 0102, 0103, 0104, 0110, 0114, 0115, 0116, 0121, 0124, 0125, 0131, 0136, 0141, 0146, 0154, 0155, 0163, 0169, 0170, 0171, 0172, 0176, కాలేజ్ రోడ్డు, గిద్దలూరు, 0130910700042587, 2629, 2693, 4479, 4493, 4499, 4500, 4514, 4516, 4519, 4520, 4530, 4535, 4539, 4567, 4579, 4581, 4584, 4586, 4589, 4591, 4593, 4594, 4603, 4609, 4618, 4621, 4640, 4655, 4878, 4902, 0130910730026384, 6386, 6388, 6409, 6435, 4887, 4898, 4930, 4936, 4938, 4943, 4949, 4958, 4959, 4965, 4966, 4967, 4969, 4972, 4975, 4978, 4979, 4983, 4986, 4987, 4988, 4991, 4992, 4993, 4994, 4995, 4996, 4997, 4998, 5004, 5005, 5015, 5026, 5027, 5028, 5031, 5032, 5039, 5057, 5065, 5067, 5074, 5075, 5078, 5079, 5080, 5081, 5082, 5084, 5085, 5086, 5087, 5092, 5093, 5097, 5098, 5099, 5100, 5101, 5103, 5116, 5117, 5118, 5119, 5123, 5124, 5127, 5131, 5137, 5151, 5152, 5153, 5156, 5163, 5169, 5173, 5178, 5180, 5183, 5185, 5186, 5200, 5201, దర్శి, ప్రకాశం, 0130640700026838, 6840, 6845, 6847, 6872, 6881, 6890, 6905, 0130640730011752, 6657, 6669, 6670, 6675, 6677, 6686, 6698, 6703, 6704, 6717, 6722, 6725, 6726, 6731, 6741, 6742, 6753, 6754, 6756, 6757, 6765, 6766, 6773, 6774, 6780, 6781, 6782, 6783, 6788, 6789, 6790, 6791, 6794, 6795, 6797, 6804, 6805, 6808, గుంటూరు రోడ్డు, ఒంగోలు, 0132480700027508, 7620, 8939, 8954, 8964, 8966, 8968, 8973, 8976, 8984, 8993, 8994, 8997, 8998, 9005, 9008, 9009, 9010, 9012, 9031, 9036, 9041, 9045, 9050, 9052, 0132480730020793, 0803, 0818, 0824, 0831, 0839, 0840, 0844, 0870, 0879, 0885, 0887, 0888, 0889, 0890, 0895, 0896, 0898, 0904, 0907, 0912, 0925, 0930, 0932, 0936, 0941, 0942, 0957, 0959, 0967, 0968, 0970, 0975, 0976, 0980, 0118, కనిగిరి, 0119420700036015, 6027, 6040, 7197, 7211, 7217, 7226, 7234, 7240, 7245, 7246, 7252, 7260, 7272, 0119420730010106, 1761, 6654, 6658, 6695, 6707, 6708, 6713, 6714, 6717, 6720, 6741, 6743, 6746, 6759, 6775, 6784, 6787, 0206, కర్నూలు రోడ్డు, ఒంగోలు, 0125140700062063, 2099, 2116, 2126, 2137, 3842, 3843, 3844, 3854, 3857, 3866, 3869, 3874, 3876, 3881, 3887, 3889, 3891, 3892, 3893, 3894, 3895, 3899, 3901, 3905, 3908, 3911, 3916, 3919, 3925, 3934, 3944, 3945, 3946, 3950, 3955, 3970, 3971, 3973, 3974, 3977, 3985, 3991, 3994, 4014, 4015, 4016, 4017, 4028, 4038, 4040, 4046, 4330, 0125140730031882, 1976, 1985, 1987, 1990, 1993, 2089, 2145, 2118, 2129, 2149, 2173, 2179, 2180, 2199, 2200, 2202, 2203, 2204, 2205, 2206, 2207, 2208, 2209, 2210, 2217, 2218, 2219, 2226, 2229, 2231, 2239, 2240, 2242, 2252, 2260, 2264, 2265, 2266, 2269, 2270, 2272, 2273, 2279, 2285, 2286, 2289, 2290, 2293, 2294, 2307, 2332, 2344, 2345, 2346, 2352, 2353, 2355, 2358, 2359, 2362, 2364, 2366, 2372, 2391, 2398, 2401, 2403, 2405, 2407, 2408, 2412, 2413, 2414, 2418, 2419, 2425, 2426, 2430, 2431, 2440, 2441, 2448, 2450, 2461, 2462, 2465, 2496, 2499, 2501, 2519, 2522, 2531, 2532, 2543, 2546, 2547, 2549, 2550, 2553, 0124, 0127, 0130, 0131, మార్కాపురం, 0131220700053519, 3934, 3948, 4072, 5492, 5494, 5508, 5513, 5543, 5552, 5569, 5577, 5581, 5593, 5595, 0131220730033207, 3228, 3241, 3247, 3248, 3266, 3267, 3268, 3269, 3270, 3271, 3272, 3273, 3274, 3275, 3276, 3279, 3281, 3284, 3285, 3286, 3291, 3293, 3296, 3297, 3298, 3299, 3314, 3315, 3317, 3318, 3322, 3359, 3361, 3362, 3368, 3374, 3375, 3376, 3381, 3385, 3387, 3389, 3394, 3401, 3413, 3414, 3419, 3430, 3438, 3460, 3463, 3465, 3470, 3474, 3476, 3477, 3486, 3491, 3510, 3520, 3522, ఒంగోలు కోర్టు రోడ్డు, 0113250700094934, 4996, 5044, 6999, 7019, 7026, 7029, 7051, 7060, 7072, 7083, 7086, 7097, 7102, 7104, 7116, 7125, 7134, 7143, 7149, 7153, 7158, 7180, 0113250730044559, 4621, 4627, 4629, 4650, 4662, 4667, 4668, 4671, 4677, 4680, 4684, 4685, 4686, 4688, 4690, 4691, 4692, 4693, 4701, 4704, 4710, 4725, 4747, 4748, 4750, 4761, 4768, 4774, 4780, 4782, 4783, 4784, 4787, 4788, 4791, 4792, 4794, 4797, 4799, 4800, 4801, 4810, 4816, 4819, 4820, 4827, 4830, 4834, 4841, 4844, 4852, 4856, 4858, 4859, 4860, 4864, 4868, 4873, 4876, 4896, 4898, 4917, 4933, 4937, 4944, పీరాల, 0115980700068075, 8249, 8256, 9877, 9887, 9890, 9900, 9910, 9912, 9913, 9918, 9936, 9943, 9946, 9948, 9970, 9972, 9975, 9976, 9977, 9980, 9981, 9999, 0013, 0115980730026848, 6855, 6868, 6880, 6893, 6903, 6908, 6918, 6921, 6931, 6932, 6934, 6935, 6936, 6941, 6943, 6944, 6948, 6951, 6976, 6982, 6984, 6996, 6998, 7006, 7016, 7019, 7020, 7021, 7029, 7033, 7034, 7050, 7054, 7055, 7060, 7063, 7064, 7065, 7076, 7083, 7086, 7087, 7090, 7094, 7105, 7109, 7117, 7118, 7131, 7143, 7144, 7145, 7156, 7158, 7159, 7160, 7163, 7166, 7175, 7176, 7188, 0190, పాదిలి, 0116030700039127, 9132, 9144, 9149, 9153, 9157, 9166, 9183, 9185, 9197, 9360, 0116030730016134, 6142, 6143, 6147, 6149, 6153, 6156, 6157, 6158, 6166, 6167, 6168, 6170, 6177, 6180, 6189, 6193, 6204, 6205, 6206, 6207, 6208, 6209, 6220, 6228, 6237, 6244, 6251, 6255, 6256, 6257, 6258, 6262, 6264, 6268, 6269, 6270, 6272, 6273, 6290, రాచెర్ల రోడ్డు, గిద్దలూరు, 0128570700034274, 4487, 4533, 5746, 5749, 5761, 5783, 5806, 5816, 0128570730034000, 9702, 9709, 9740, 9741, 9742, 9743, 9749, 9754, 9755, 9761, 9769, 9777, 9778, 9779, 9789, 9790, 9791, 9811, 9813, 9816, 9818, 9819, 9820, 9821, 9822, 9823, 9824, 9826, 9827, 9828, 9832, 9833, 9842, 9847, 9850, 9851, 9856, 9862, 9863, 9864, 9898, 9899, 9904, 9909, 9910, 9917, 0337, రైల్వే స్టేషన్‌రోడ్డు, గిద్దల